



Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com






ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 664 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర గురువారం 19 ఫిబ్రవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం

## భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం

-: సుందర్ పిచాయ్ -భారత్ ఒక గొప్ప సాంకేతిక పరివర్తన దశలో ఉందన్న సుందర్ పిచాయ్

-దేశ భవిష్యత్తును ఏఐ నిర్దేశించబోతోందని ఉద్ఘాటన

-ప్రధాని మోదీతో భేటీ, ఏఐపై సహకారానికి చర్చలు

-గూగుల్ జెమినైకి భారత్ అతిపెద్ద మార్కెట్లలో ఒకటి అని వెల్లడి

3



## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల..

-తెలంగాణలో రెండు స్థానాలకు ఎన్నికలు

3



10 రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు

ఈ నెల 26న నోటిఫికేషన్ విడుదల

మార్చి 16న ఎన్నికలు, అదే రోజు ఓట్ల లెక్కింపు




## జన సైనికుల కుటుంబ ఆర్థిక భద్రత కు, సేవల గుర్తింపు కు... ఉద్యమి, సాధక్, ప్రధాత గా జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు జనసేనుడి రూట్ మ్యాప్ సిద్ధం

### ఉద్యమి

పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని, సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేసేందుకు ముందుకొచ్చి పార్టీ సభ్యత్వం తీసుకునేవారు.

### సాధక్

పార్టీ పోరాటానికి మరింత బలాన్ని చేకూర్చేలా కొత్తవారిని ప్రభావితం చేస్తూ, నవతరంలో ప్రేరణ కలిగించి పార్టీలోకి ఆహ్వానిస్తూ, సభ్యత్వాలు చేయించేవారు

### ప్రధాత

పార్టీకి పరోక్షంగా ఆర్థిక, సాంకేతిక లేదా మేధోపరమైన సహకారం అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారు.

పూల చైతన్య మోహన్ నాయుడు
జిల్లా కార్యదర్శి



## కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం...

**ఆధారాలు ఉంటే అసెంబ్లీలో చర్చకు రండి: అనిత**

రసాయనాలతో నెయ్యి తయారు చేశారని సిట్ రిపోర్ట్ ఇచ్చిందన్న అనిత

పింక్ డైమండ్ పేరుతో గతంలో సభా సమయం వృథా చేశారని మండిపాటు

సాక్షిలో రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని ఎద్దేవా



3

## తిరుమల లడ్డూపై శాసనమండలిలో చర్చించాలి

-బొత్స సత్యనారాయణ

-ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే అని డిమాండ్

-వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలన్న బొత్స



3

## సుమన్‌ను బేషరతుగా విడుదల చేయాలి

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకునే కుట్రలో భాగమే ఈ అరెస్ట్ అని ఆరోపణ

అధికార పార్టీకి కొందరు పోలీసులు తొత్తులుగా మారారని విమర్శ



3

# జహీరాబాద్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

## - పట్టణాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని నిరూపించిన ప్రజలు

జహీరాబాద్, ఫిబ్రవరి 18:)
కాంగ్రెస్ పార్టీతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని నమ్మి, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కట్టబెట్టిన జహీరాబాద్ పట్టణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్‌రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్‌రెడ్డి లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని,అభివృద్ధి, పారదర్శక పాలన కోసం ప్రజలు కాంగ్రెస్‌పై ఉంచిన నమ్మకానికి ఇది ప్రతీక అని పేర్కొన్నారు. ఈ ఎన్నికలకు పార్లమెంట్ ఇంచార్జిగా మంత్రివర్యులు అజారుద్దీన్, కో-ఆర్డినేటర్‌గా టి ఎం ఆర్ ఈ ఐ ఎస్ చైర్మన్ మహమ్మద్ ఫహీమ్ ఖురేషి,పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శెట్కార్ మార్గదర్శకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగడం వల్లే మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోగలిగామని వివరించారు.ఈ అద్భుత విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చంద్రశేఖర్,మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్.తన్వీర్,సిడిసి చైర్మన్,ఆత్మకమిటి చైర్మన్ గార్లకి మరియు పట్టణ&మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులకు,యూత్ కాంగ్రెస్ నాయకులకు జహీరాబాద్ పట్టణ ప్రజల తరపున,పార్టీ కార్యకర్తల తరపున వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ, పట్టణంలో మౌలిక సదుపాయాల విస్తరణ, సమగ్ర అభివృద్ధి, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లు సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా



సంక్షేమమే ధ్యేయంగా, ప్రతి వర్గానికి అందుబాటులో ఉంటూ విశ్వసనీయమైన పాలనను అందిస్తామని, జహీరాబాద్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు హామీ ఇచ్చారు



# జంగారెడ్డిగూడెంలో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పర్యటన

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని పలుచోట్ల ూూజూదీ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పర్యటించారు. ఈ సందర్భంగా అనారోగ్యానికి గురైన కౌన్సిలర్ నంబూరు రామచందర్ రాజు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వక్ఫ్ బోర్డు పూర్వ అధ్యక్షుడు షేక్ ముస్తఫాకు మాతృవియోగం కలగడంతో ఆయన నివాసానికి వెళ్లి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చక్కటి బడ్జెట్‌తో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో Telugu Desam Party పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.
?

# ప్రకృతి వ్యవసాయంతో దీర్ఘకాలిక ప్రయోజనాలు

జహీరాబాద్
ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి లావణ్య అన్నారు. బుధవారం మండలంలోని బాబానగర్ గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రకృతి వ్యవసాయం సాగు వల్ల రైతులకు, భూమికి, పర్యావరణానికి, ప్రధాన పంట వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు వివరించారు.
ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో ద్రవ జీవామృతంతో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది, పైరు ఏపుగా పెరుగుతుందని వివరించారు. అదే క్రమంలో చీడపీడలను తట్టుకుని వేరు శాతం అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులు అధిక దిగుబడుల కోసం





ఎరువులు, క్రిమిసంహారక మందులు విచ్చలవిడిగా వాడుతుండడంతో నేల కలుషితమవుతుందన్నారు. దీంతో దిగుబడులు భారీగా పడిపోతున్నాయని పేర్కొన్నారు. అలాకాకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో వ్యవసాయం చేయడం వలన భూమిలో సారం పెరగడంతో పాటు దిగుబడులు కూడా పెరుగుతాయని తెలిపారు.
పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేస్తున్న రాయిపల్లి-డి గ్రామ మహిళా రైతులు మణెమ్మ & సుశీలమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొని వారి అనుభవాలను మిగతా రైతులతో పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా రైతులు మాట్లాడుతూ కాషాయాల తయారీ, వాటి వినియోగం పై ఆ గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రదీప్ కుమార్, వీరేందర్, బి.టి.యం చరణ్, రైతులు వెంకటాచలం, నారాయణ రెడ్డి, రవి, శ్రీనివాస్ రెడ్డి, జంపన్న, ఎల్లా రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టిసీమ వీరేశ్వరస్వామిని దర్శించుకున్న శేఖర్ మాస్టర్ దంపతులు




పోలవరం, ఫిబ్రవరి 17:
పోలవరం మండలంలోని లిపట్టిసీమ శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వర స్వామి ఆలయంలిను ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ దంపతులు బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యం గురించి ఆలయ అర్చకులను అడిగి తెలుసుకున్నారు. పట్టిసీమ ఆలయాన్ని సందర్శించడం ఆనందంగా ఉందని శేఖర్ మాస్టర్ తెలిపారు.అనంతరం ఆలయ అర్చకులు శేఖర్ మాస్టర్ దంపతులకు వేదాశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫెర్రీ కాంట్రాక్టర్ మణికంఠ సతీష్, అయ్యప్ప, లోవిశెట్టి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడామైదానంలో విద్యార్థులతో స్పోర్ట్స్ మీట్

ద రామసముద్రం పిబ్రవరి 18 రామసముద్రం మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న క్రీడా మైదానంలో బుధవారం విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించిన బ్లుమింగ్ రోజస్ పాఠశాల కరస్పండెట్ శశికళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా డాక్టర్ ప్రత్యూష, విశ్రాంతి మున్సిపల్ కమీషనర్ ఆనందరావు ఏ ఎస్సై హిమాచలపతి,పోలీస్ శ్రీనివాసులు, సాఫ్ట్ వేర్ కుమార్ నాయుడు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి విద్యా ర్థులతో ఆటల పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నాముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి క్రీడాలు ఎంతో అవసరమని, యోగ వల్ల మేథో శక్తి పెరుగుతుందని, విద్యార్థులు ఉల్లాసంగా



ఉంటారని,పిల్లలకు ఆటలు పెట్టడంతో పిల్లలు చదువు తో పాటు జ్ఞానం పెరుగుతుందన్నారు, ప్రతి ఒక్కరూ ఉదయం యోగ చేస్తే శరీరంలో మార్పులు వస్తాయని ఆటల్లో గెలిపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంతి మున్సిపల్ కమిషనర్ ఆనందరావు, డాక్టర్ ప్రత్యూష,ఏ ఎస్సై హిమాచలపతి, శ్రీనివాసులు,శశికళ, ఏకాంబరం, సాఫ్ట్ వేర్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# జంగారెడ్డిగూడెంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం

## -పంట నమోదు, ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై రైతులకు అవగాహన



జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 17:
జంగారెడ్డిగూడెం మండలం ఫైర్ స్టేషన్ సమీపంలోని కొత్తూరు లక్ష్మయ్య గారి పొలం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారి సి. పవన్ కుమార్ హాజరై పంట నమోదు, ఫార్మర్ రిజిస్ట్రేషన్, కౌలు రైతు కార్డు ద్వారా లభించే ప్రయోజనాలు, కిసాన్ డ్రోన్ బుకింగ్ విధానం తదితర అంశాలపై రైతులకు వివరించారు. పంట నమోదు ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధి సులభంగా అందుతుందని తెలిపారు.మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ భాషా కేఆర్ పురం సబ్‌డివిజన్ పరిధిలోని గురవాయిగూడెం గ్రామాన్ని సందర్శించారు. అక్కడ పంట నమోదు, ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బంది, వ్యవసాయ సహాయకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.రైతులతో మాట్లాడిన జిల్లా వ్యవసాయ అధికారి, పంట నమోదు ప్రాముఖ్యత మరియు ఫార్మర్ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ నెల 20వ తేదీ పంట నమోదు చివరి తేదీ అని, ఆలోపు అన్ని రైతులు నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ సహాయకులు కూడా గ్రామాల్లో అవగాహన కల్పించి నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం. రవిచంద్ర, జి. ఫణికుమార్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు



# హామీని అమలుపరిచిన సర్పంచ్

## - ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు

మునగాల, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 18 : మండలంలోని నర్సింహులగూడెంలో గత కొన్నాళు ళ్ళగా ముత్యాలమ్మ బావి డొంకకు రహదారికి ఇరువైపులా కంప చెట్లు, వాగు ఉండడంతో అటువైపు వెళ్ళే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఎన్నికల వేళ సర్పంచ్ కుంచం ఇందిరా నర్సయ్యలు డొంక రహదారిని తన స్వంత నిధులతో మరమ్మతులు చేయిస్తానని హామీ ఇవ్వడంతో ఈ మేరకు రహదారికి మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. దీంతో రైతులు, గ్రామస్థుల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సీతారాములు, వార్డు సభ్యులు, రైతులు గ్రామస్థులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# దొంగల భయంతో ప్రజలు జాగారాలు

కంచికచర్ల, సింహగర్జన ప్రతినిధి (లక్ష్మి), ఫిబ్రవరి 18 : కంచికచర్ల పట్టణంలో దొంగలు హల్ చల్ చేస్తున్నారు. ఇక రాత్రిళ్ళు జాగారం చేస్తూ కాపలా కాస్తున్న పట్టణ ప్రజలు కొన్ని రోజులుగా దొంగలు, వాళ్ళ ప్రతాపం చూపిస్తుంటే భయం, నిద్రలేని రాత్రి లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా చెప్పాలంటే రక్షక భటులు వలన రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. పోలీస్ లు సివిల్ సెటిల్మెంట్ ల మీద ఉన్న శ్రద్ధ "లా అండ్ ఆర్డర్" మీద లేదని పట్టణ ప్రజలు తెలిపారు

# ఆకస్మిక తనిఖీలు చేసిన ఎంపీడీవో

నందిగామ, సింహగర్జన ప్రతినిధి (లక్ష్మి), ఫిబ్రవరి 18 : నందిగామ మండలం అంబారుపేట, ఐతవరం గ్రామాల స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డులను ఎంపీడీవో సాధారణ తనిఖీల్లో భాగంగా తనిఖీలు చేసి స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డుల ఉద్యోగస్తుల అటెండన్స్ రిజిస్టర్ ను, అదేవిధంగా సర్వే రిపోర్ట్ లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ పరిశీలించారు

# శివం శైవం మూవీ టీజర్ రిలీజ్

## - ఎంపీ పురంధేశ్వరి చేతుల మీదుగా ఆవిష్కరణ
## - దర్శకుడు శ్రీనివాస్ కు ప్రశంసలు



హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 18 : భారతీయ జనతా పార్టీ తరపున రాజమహేంద్రవరం లోక్‌సభ సభ్యురాలిగా ప్రాతినిధ్యం వహిస్తున్న దగ్గుబాటి పురంధేశ్వరి కేవలం ఒక రాజకీయ నాయకురాలిగానే కాకుండా, స్వర్గీయ నందమూరి తారక రామారావు సుపుత్రిగా 'చిన్నమ్మ' అని ప్రజలచే ఆప్యాయంగా పిలవబడతారు. రాజకీయంగా అపారమైన అనుభవం కలిగిన ఆమె కేంద్ర మంత్రిగా గతంలో పనిచేసి తనదైన ముద్ర వేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక భూమిక పోషిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ముద్దుల తనయగా, రాజకీయ అనుభవం కలిగిన ప్రముఖ నాయకురాలైన ఆమె చేతులమీదుగా ఈ కార్యక్రమం జరగడం చిత్ర బృందానికి విశేషంగా నిలిచింది. మహా శివరాత్రి పర్వదినాన ఆధ్యాత్మిక వాతావరణంలో, మ్యాంగో మ్యూజిక్ ఛానల్ వేదికగా సోమవారం ఈ వేడుక వైభవంగా నిర్వహించారు. దర్శకుడు సాయి శ్రీనివాస్ ఎంకే మాట్లాడుతూ ఇది దేవుడి పేరుతో జరిగిన హత్యల కథ. నిజ సంఘటనల స్ఫూర్తితో రూపొందించిన ఈ చిత్రం కర్మ, నమ్మకం, నేరం చుట్టూ తిరిగే గ్రామీణ నేపథ్యంలోని లోతైన సంఘర్షణను చూపిస్తుంది. పూర్తిగా ఒకే గ్రామంలో సాగే ఈ కథ ప్రేక్షకులకు ఉత్కంఠభరితమైన అనుభూతిని ఇస్తుంది అన్నారు. కథ, కథనం, దర్శకత్వ బాధ్యతలను ఆయనే నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్రంలో హీరోగా దినేష్ కుమార్, హీరోయిన్‌గా అన్సు పొన్చెన్, రెండో హీరోగా జయంత్, ప్రతినాయకుడి పాత్రలో రాజశేఖర్, హీరో బాల్యపాత్రలో అల్లూరి అనికేత్ నటిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ నేపథ్యంతో గ్రామీణ వాతావరణంలో తెరకెక్కిన ఈ చిత్రం 2026లో థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇది కేవలం సినిమా మాత్రమే కాదుడ గ్రామీణ జీవితంలో దాగి ఉన్న భయం, నమ్మకం, నేరం వెనుక ఉన్న అసలు నిజాన్ని ప్రశ్నించే కథ అని దర్శకుడు పేర్కొన్నారు. ప్రతి ఫ్రేమ్‌లో నిజాయితీ, ప్రతి సన్నివేశంలో ఉత్కంఠ, ప్రతి మలుపులో ఆశ్చర్యం నింపే విభిన్నమైన విలేజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. గ్రామీణ నేపథ్యాన్ని కొత్త కోణంలో ఆవిష్కరిస్తూ, కథా కథన పరంగా ప్రేక్షకులను కట్టిపడేసే చిత్రంగా "శివం శైవం  ది 1989 ఫైల్ కేస్" నిలుస్తుందని చిత్ర బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. ఫస్ట్ లుక్, టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందని, తమ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలియజేయాలని చిత్ర బృందం కోరింది. స్పెల్కల్ గా థాంక్స్ చెప్పుకోవాల్సింది, క్రాంతి కుమార్ నీల ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్ గా చేశారు. అలాగే హీరోగా దినేష్ కుమార్, అల్లూరి సుధీంద్ర కృష్ణ చౌదరి ఈ సినిమాకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా వర్క్ చేస్తున్నారు. అత్యంత ప్రమాణాలతో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఇక్కడ సంకల్పంతో మేము మా టీ మంత్ వర్క్ చేస్తూ ఉన్నామని మీడియాకు వెల్లడించారు. ప్రొడ్యూసర్ వాాణ×+ాచీణాా ాా=జీఖచీూ్రాాాా=ూాా, అలాగే ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్గా వర్క్ చేసిన చీఙఎంప్త్రఱ్గాాజ–జనాాజుఖాా ఈ చిత్రంకు మ్యూజిక్ తో ప్రాణం పోశారు. అలాగే ప్రతి టెక్నీషియన్ కి ఇందులో వర్క్ చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మీడియాతో మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు



# మాజీ సైనికుల ఇళ్ల స్థలాలపై నిరసన జీఓ అమలు చేయాలంటూ డిమాండ్

మార్కాపురం, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 18 : మాజీ సైనికులకు ప్రభుత్వ ఉత్తర్వుల (జీఓ) ప్రకారం ఇళ్ల స్థలాలు మరియు భూములు తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేస్తూ మార్కాపురం పట్టణంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. స్థానిక జై జవాన్ యూనియన్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం సమీపంలోని సీపీఐ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ నిరసనలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశానికి సేవలందించిన మాజీ సైనికుల సంక్షేమం దృష్ట్యా గత ప్రభుత్వాలు 175 చదరపు గజాల ఇళ్ల స్థలం, అలాగే ఐదు ఎకరాల పొడి భూమి లేదా 2.5 ఎకరాల తడి భూమి కేటాయించేందుకు నిర్ణయాలు తీసుకున్నాయని గుర్తుచేశారు. మాజీ సైనికులు గత కొన్ని నెలలుగా తహసీల్దార్, సబ్ కలెక్టర్, జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ తదితర అధికారులను పలుమార్లు కలిసి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్యకు పరిష్కారం దొరకలేదని తెలిపారు. జీఓ అమలులో నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. ఇకపై కూడా సమస్య పరిష్కారం కాకపోతే "చలో అమరావతి" అనే నినాదంతో శాంతియుతంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మాజీ సైనికుల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, వీరనారీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు.

# రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల.

రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలోని రెండు స్థానాలు సహా 10 రాష్ట్రాల్లో 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 26వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్, మార్చి 16న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. తెలంగాణ నుంచి సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీలతో పాటు 37 మంది పదవీ కాలం ఏప్రిల్ నెలతో ముగియనుంది. మహారాష్ట్రలో 7, ఒడిశా 4, తమిళనాడు 6, పశ్చిమ బెంగాల్ 5, అసోం 3, బీహార్ 5, ఛత్తీస్‌గఢ్ 2, హర్యానా 2, హిమాచల్ ప్రదేశ్ 1, తెలంగాణలో 2 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ విడుదల, మార్చి 5 నామినేషన్ దాఖలు చేయడానికి చివరి గడువు, మార్చి 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు.

# కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం...

తిరుమల లడ్డూలోని కల్తీ నెయ్యి వ్యవహారంపై సభలో చర్చించాలని వైసీపీ పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో చర్చకు తాము సిద్ధమని అన్నారు. చర్చకు ఆధారాలతో రావాలని వైసీపీకి సవాల్ విసిరారు. ప్రజాహితం కోసం ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు సవాల్ విసిరారు. అది నెయ్యి కాదు, రసాయనాల మిశ్రమమని సిట్ రిపోర్ట్ తేల్చిందని తెలిపారు. చర్చకు సిద్ధమని సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని గుర్తుచేశారు.దేవుడంటే వైసీపీ సభ్యులకు భక్తిభావం లేదని... పాల సేకరణ కూడా లేని సంస్థకు నెయ్యి సరఫరా కాంట్రాక్టును ఇచ్చారని అనిత మండిపడ్డారు. ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని అన్నారు. గతంలో పింక్ డైమండ్ పేరుతో సభా సమయాన్ని వృథా చేశారని... అధికారుల విచారణలో అసలు పింక్ డైమండే లేదని తేలిందని చెప్పారు. వేంకటేశ్వరస్వామితో పెట్టుకోవద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్ రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని అనిత దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో యాడ్స్ రూపంలో సాక్షికి రూ. 600 కోట్ల ప్రజాధనాన్ని చెల్లించారని విమర్శించారు. మదనపల్లి చిన్నారి హత్య కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని... తప్పు చేశాడు కాబట్టే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు

# భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం:

భారతదేశం ఒక గొప్ప సాంకేతిక పరివర్తనకు నాంది పలుకుతోందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషించనుందని ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. ప్రస్తుత దశను పరివర్తన సమయంగా ఆయన అభివర్ణించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇది టెక్నాలజీ, ఆవిష్కరణలు, మరియు ఏఐ విస్తృత వినియోగంతో నడిచే ఒక దశాబ్ద కాలపు మార్పుకు నాందిలా అనిపిస్తోంది" అని పేర్కొన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లబ్ధి పొందేందుకు భారతదేశం ప్రత్యేకమైన స్థితిలో ఉందని, అయితే ఈ అవకాశంతో పాటు గొప్ప బాధ్యత కూడా ఉంటుందని సుందర్ పిచాయ్ నొక్కిచెప్పారు. ఏఐ పరిశోధనలలో బలమైన పెట్టుబడులు పెట్టాలని, దాని వినియోగాన్ని అన్ని రంగాలకు విస్తరించాలని ఆయన సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి విభాగానికి ఏఐ ప్రయోజనాలు చేరేలా పునాది స్థాయి నిర్మాణం జరగాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు.గత కొన్నేళ్లుగా భారత్ డిజిటల్ రంగంలో అద్భుతమైన పురోగతి సాధించిందని పిచాయ్ ప్రశంసించారు. "భారతీయ వినియోగదారులు వాయిస్ ఆధారిత, ఇమేజ్ ఆధారిత సెర్చ్‌లను ప్రపంచంలోనే అత్యధికంగా స్వీకరిస్తున్నారు. ఇది దేశ ప్రజలు కొత్త టెక్నాలజీలను ఎంత వేగంగా అందిపుచ్చుకుంటున్నారో చూపిస్తోంది," అని ఆయన తెలిపారు. గూగుల్ ఏఐ టూల్ 'జెమినై'కి భారతదేశం అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా నిలవడం, ఇక్కడి వినియోగదారులలో ఏఐ పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు.ఈ పర్యటనలో భాగంగా, సుందర్ పిచాయ్ ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏఐ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్ ఎలా కలిసి పనిచేయగలదనే అంశాలపై వారు చర్చించారు. ఈ భేటీపై ప్రధాని మోదీ స్పందిస్తూ, ఏఐ రంగంలో ప్రభుత్వం, గూగుల్ మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలపై పిచాయ్‌తో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు.భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరాన్ని కూడా పిచాయ్ ప్రస్తావించారు. పాఠశాల విద్యార్థులలో చిన్న వయసు నుంచే ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'తో కలిసి గూగుల్ పనిచేస్తోందని, తరగతి గదుల్లోకి రోబోటిక్స్, కోడింగ్‌ను తీసుకువెళుతున్నామని వివరించారు. సరైన పెట్టుబడులు, విధానాలు అమలు చేస్తే, భారతదేశ సమగ్ర అభివృద్ధికి, దీర్ఘకాలిక పరివర్తనకు ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# తిరుమల లడ్డూపై శాసనమండలిలో చర్చించాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు. మండలి మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... తిరుమల లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని అసత్య ప్రచారం చేస్తున్నారని, సీబీఐ దర్యాప్తులో ఎలాంటి కొవ్వు లేదని తేలిందని ఆయన అన్నారు.

"ఇందాపూర్ ద్వారా దోచుకోవాలనేది చంద్రబాబు దుర్బుద్ధి. హోంమంత్రి వచ్చి ఏదేదో మాట్లాడుతున్నారు. మేం కూడా వాస్తవాలు తేల్చాలనే తిరుమల లడ్డూపై మండలిలో చర్చిద్దామని కోరుతున్నాం. ఇందాపూర్‌తో హెరిటేజ్ సంస్థ చీకటి ఒప్పందం చేసుకుంది. సభలో బడ్జెట్‌తో పాటు ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే" అని బొత్స అన్నారు.తాము చెబుతున్న దాంట్లో అవాస్తవాలు ఉంటే వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలని బొత్స సవాల్ విసిరారు. ఆధారాలతో సహా తాము నిరూపిస్తామని చెప్పారు. రూ.320కి కొనుగోలు చేసే నెయ్యిని రూ.700కి పెంచడం వెనుక ఉన్న కారణం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని అన్నారు. వీళ్లు చేస్తున్న దోపిడీని బీజేపీ నేతలు సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి అధికారంలో ఉండే నైతికత లేదని అన్నారు.  గతంలో తిరుమల లడ్డూ ఇస్తే భక్తులు కళ్లకు అద్దుకుని తినేవారని, ఇప్పుడు లడ్డూ ఇస్తే పరిశీలించి చూసి తింటున్నారని బొత్స చెప్పారు. మంత్రి నారా లోకేశ్ తెలిసీ తెలియక మాట్లాడుతున్నారని విమర్శించారు. తాము పట్టుకోల్పోయామనే భావనలో ఆయన ఉంటే ఉండనివ్వాలని... తమకు ఎలాంటి నష్టం లేదని అన్నారు


# బిల్ గేట్స్ పై వైసిపి విమర్శలు సిగ్గుచేటు

## పారిశ్రామికవేత్తలపై విమర్శలు వైసిపి దివిజారుడుతనానికి నిదర్శనం విజయలక్ష్మి



ఎమ్మిగనూరు ఫిబ్రవరి

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జగనేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ కమిటీ సూచనల మేరకు పట్టణ కోశాధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ బిల్ గేట్స్ పై విమర్శలు చేసిన వైసిపి పై తీవ్రంగా మండిపడ్డారు. ప్రపంచ ధనికుడు మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ రాష్ట్రాన్ని సందర్శించడం ప్రపంచ పారిశ్రామికవేత్తలందరూ ఆయన కదలికలను గమనించి రాబోయేటువంటి రోజుల్లో విదేశీ పట్టుబడులు భారీగా రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని ముందు చూపుతో చంద్రబాబు గారు ఆయన్ని ఆహ్వానించటం జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు విమర్శలు చేయటం తగదని విజయలక్ష్మి హెచ్చరించారు. ఎం ఓ యు లు కూడా తెలియని వారు టీ ఖర్చులు సమోసా ఖర్చులు ప్రజలకు తెలపాలని ప్రెస్మీట్లు పెట్టడంవైసిపిదిగుజారుడుతనానికి నిదర్శనం అని రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని విజయలక్ష్మిఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సంక్షేమం కోసం పరిశ్రమలు పెట్టుబడుల కోసం ఏడు పదుల వయసులో కూడా అహర్నిశలు చంద్రబాబు కృషి చేస్తుంటే లోకేష్ బాబు విదేశీ పర్యటనల ద్వారా తెచ్చిన పరిశ్రమలను అడ్డుకొని కోర్టుల ద్వారా పిటిషన్లు వేయించిపారిశ్రామికవేత్తలను భయభ్రాంతులకు గురి చేస్తూ వైసిపి నాయకులు పైశాచిక ఆనందాన్నిపొందుతున్నారని విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసియాఖండంలోనే అతిపెద్ద ప్రాజెక్టులను విశాఖపట్నం ప్రాంతంలో తీసుకొనివచ్చి ఇరవై లక్షల ఉద్యోగాల కల్పనతో ప్రభుత్వం ముందుకు పోతుంటే వైసిపి నాయకులు అలజడలు సృష్టించి నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని విజయలక్ష్మి తీవ్రంగా మండిపడ్డారు. వైసిపి వారి పార్టీ నాయకులకు పార్టీ భవిష్యత్తు అర్థంఅయ్యిందని ఇకభవిష్యత్తులోకనుమరుగవుతుందని తెలిసే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని విజయలక్ష్మి తెలిపారు. పారిశ్రామిక రంగం అంటే అప్పడాలు పచ్చళ్ళు రొయ్యలు పీతలు కాదని ఎద్దేవా చేశారు. ఐటి రంగంలో  నాటి సైబరాబాద్ అభివృద్ధి ప్రదాత నేటి అమరావతిని కృషివలుడు చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి వైసిపి నాయకులు ఆనందించి అభినందించాలని విజయలక్ష్మి  కొనియాడారు.




Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com